
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 6 డిసెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కాలువల్లో పూడిక తొలగింపు



ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : నగరంలోని బుజబుజ నెల్లూరు, ఇందిరమ్మ కాలనీ ప్రాంతాల్లో మంగళవారం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, కమిషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి పర్యటించారు. అన్ని ప్రాంతాలలో తుపాన్ సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను, పార్టీ నాయకులను ఆదేశించారు. 25, 24 డివిజన్లో పర్యటించారు. ఆయన 30వ డివిజన్లో పర్యటించి అక్కడ చేపడుతున్న తుపాన్ సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆయన వెంట నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, కమిషనర్ వికాస్ మర్మత్, విజయ డైరీ చైర్మన్ కె రంగారెడ్డి, ఆయా డివిజన్ల ఇన్‌ఛార్జులు ఉన్నారు. ఎపిఎస్ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్ రెడ్డి, జెడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి ఉన్నారు.

'మిచాంగ్' బీభత్సం..!

మిచాంగ్ తుపాన్ బీభత్సం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున తుపాన్ తీరందాటింది. సోమవారం రాత్రి 11 గంటల నుంచి భారీ వర్షం, భీకరమైన గాలులతో జనం బెంబేలెత్తిపోయారు. రాత్రి కావడంతో జనం ఇళ్లలో ఉండడం ప్రాణనష్టం తప్పింది. గాలులకు భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. స్తంభాలు పడిపోయాయి. ఆదివారం నుంచే భారీ వర్షాలు రావడంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కాలువలు పొంగిపొర్లాయి. మనుబోలులో అత్యధికంగా మంగళవారం 317 మిమి, నెల్లూరు నగరంలో 243 మిమి వర్షపాతం నమోదయ్యింది. నారుమళ్లు, అరటి, తమలపాకు తదితర పంటలు దెబ్బతిన్నాయి. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్, కలెక్టర్ హరినారాయణన్ తుపాన్ బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. జిల్లాలో పలు చెరువులు తెగాయి. 120 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సిపిఎం, టిడిపి, వైసిపి, జనసేన నేతలు సహాయక చర్యలు చేపట్టారు.

- ◆భారీ వృక్షాలు నేలమట్టం
- ◆విద్యుత్‌శాఖకు రూ.10కోట్లు నష్టం
- ◆నెల్లూరు నగర జీవనం అస్తవ్యస్తం
- ◆అంధకారంలో అనేక ప్రాంతాలు
- ◆చెరువులకు గండ్లు, అధికారుల సహాయక చర్యలు



రహదారిపై వర్షపునీరు ప్రవాహం ఇలా..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మిచాంగ్ తుపాన్ జిల్లా ప్రజలకు కాళరాత్రిని మిగిల్చింది. తుపాన్ సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు బీభత్సం చేసింది. భారీ ఈదురుగాలులతో వణికించింది. ఓ వైపు భారీ వర్షం, మరో వైపు గాలులతో విరుచుకుపడింది. ప్రజలు అప్పటికే ఇళ్లకు చేరడంతో ప్రాణనష్టం తప్పింది. ఫ్లెక్సీలు తెగిపడడంతోపాటు, భారీ వృక్షాలు పడిపోయాయి. కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు, స్తంభాలపై పడడంతో దెబ్బతిన్నాయి. అనేక చోట్ల చెట్లు పడిపోవడంతో కార్లు, స్కూటర్లు దెబ్బతిన్నాయి. భారీ వర్షాలు కారణంగా నెల్లూరు నగరంతోపాటు పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. మూడ్రోజుల నుంచి ఎడతెరపి వర్షాలు, మరో వైపు తుపాన్‌తో జనం భయభ్రాంతులకు గురయ్యారు. నెల్లూరు నగరంలోని ముత్తుకూరు గేట్, మాగుంట లేవుట్, ఆత్మకూరు బస్టా, ఒడ్ విజయమహల్‌గేటు ప్రాంతాల్లోని అండర్ బ్రిడ్జిల్లో భారీగా నీరు చేరడంతో అధికారులు రాకపోకలు మూసివేశారు. మాగుంట లేవుట్‌లోని ప్రధాన రహదారిలో చెట్లు పడిపోవడంతోపాటు నీరు చేరడం ఆ ప్రాంత వాసులు ఇళ్లలో నుంచి బయటకు రాలేదు. సోమవారం రాత్రి నుంచి విద్యుత్ లేకపోవడంతో సెల్ ఫోన్లు, నెట్‌వర్క్ పనిచేయడం లేదు. హోటళ్లు ఎక్కడా లేవు. సాధారణ జనం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నయ్ - నెల్లూరు , నెల్లూరు - ఇందుకూరుపేట, రోడ్లు రాక పోకలు నిలిచిపోయాయి. సూళ్లూరుపేట వద్ద జాతీయరహదారిపై నీరు రావడంతో చెన్నయ్‌కి వాహనాలు నిలిపేశారు. నెల్లూరు నగరం అయ్యప్పగుడి వద్ద వర్షపు నీటితో రోడ్లు కనిపించకపోవడంతో నగరంలోని రాకపోకలు నిలిచాయి.



దగదర్తి -చెన్నూరు ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

విద్యుత్‌శాఖకు రూ.10కోట్లు నష్టం

మిచాంగ్ తుపాన్‌తో విద్యుత్‌శాఖ భారీగా నష్టపోయింది.సోమవారం రాత్రి తుపాన్ కారణంగా నెల్లూరు జిల్లాలో అపార నష్టం వాటిల్లింది. 4,500విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. 1081ట్రాన్స్‌ఫార్మర్‌లు దెబ్బతిన్నాయి. నెల్లూరు నగరంలోని డైకాస్‌రోడ్డు, పొదలకూరు రోడ్డు, వేదాయపాళెం, రామూర్తినగర్, తెలుగుగంగ సబ్ స్టేషన్లతోపాటు గూడురు, ఇందుకూరుపేట, కావలి ప్రాంతాల్లోని సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయి. వందలాది మీటర్లు, విద్యుత్ వైర్లు తెగిపోయాయి. మంగళవారం ఉదయం నుంచి విద్యుత్ అధికారులు 100 ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి 4వేల స్తంభాలను పునరుద్ధరించినట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాపితంగా అనేక గ్రామాలు, నెల్లూరు నగరంలో అనేక ప్రాంతాలు అంధకారంలో ఉన్నాయి.

భారీ వర్షం, ఈదురుగాలులు..!

మిచాంగ్ తుపాన్ కారణంగా వర్షం. ఈదురుగాలులు ప్రజలను ఆందోళనకు గురిచేసింది. మూడు రోజులుగా అల్పపీడనం కారణంగా చెరువులు, కాలువలు, డ్రెయినేజీలు పొంగిపొర్లాయి. నెల్లూరు నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి, జిల్లా వ్యాపితంగా మంగళవారం ఒక్క రోజే 164.7 మిమి వర్షపాతం నమోదైయింది. మనుబోలులో 317 మిమి, సైదాపురంలో 283, నెల్లూరు నగరం 254, పొదలకూరు 234, వెంకటాచలం 227, సంగం 220, నెల్లూరు రూరల్ 243, రాపూరు 213, ముత్తుకూరు 218 మిమి నమోదైయింది. జిల్లావ్యాపితంగా 38 మండలాల్లో తుపాన్ ప్రభావం చూపింది. పెన్నా, కాళంగి, పంబలేరు, పిల్లాపేరు, నదుల్లో నీరు చేరాయి. గాంధీబొమ్మ ప్రాంతంలో భారీ చెట్లు కరెంట్ తీగలపై పడ్డాయి. సోమవారం రాత్రి నుండి ప్రాంతాల్లో విధ్యుత్ సదుపాయం లేదు. పిడబ్బు ఆఫీసు, కలెక్టరేట్, పడారుపల్లి, బుజబుజ నెల్లూరు , కనుపర్తిపాడు, దాదాపు జిల్లా వ్యాపితంగా చెట్లు కూలీపోయాయి. మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ సిబ్బంది చెట్లను తొలగించి, విద్యుత్ పునరుద్ధరిస్తున్నారు. మంగళవారం రాత్రికి అనేక ప్రాంతాలకు కరెంట్ సదుపాయం లేదు. బుదవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ జరుగుతుందని అధికారులు తెలిపారు.

చెరువులకు గండ్లు,

మిచాంగ్ తుపాన్ కారణంగా జిల్లాలో చెరువుల్లోకి నీరు చేరింది. పలు చెరువులకు గండ్లు పడ్డాయి. కావలి నియోజవర్గంలోని దగదర్తి- చెన్నూరు ప్రధాన రహదారికి గండ్లు పడ్డాయి. నెల్లూరు రూరల్ మండలం సౌత్‌మోపూరు కెనాల్‌కు గండి పండింది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గొలగమూడి అనికేపల్లి, కసుమూరు, పొదలకూరు, కావలి, మనుబోలు, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. తుపాన్ ప్రత్యేక అధికారి హరికిరణ్, కలెక్టర్ హరినారాయణన్ పలు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. కుటుంబానికి రూ 2500, వ్యక్తికి రూ 1000 తక్షణం సాయం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ప్రత్యేక అధికారి తెలిపారు. నెల్లూరు నగరంతోపాటు, అనేక ప్రాంతాల్లో విద్యుత్ లేక అంధకారంలో ఉంది. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు నెల్లూరు రూరల్ ప్రాంతంలో పర్యటించి బాధితులను పరామర్శించారు. వెంటనే సదుపాయం కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు.



కలెక్టరేట్ వద్ద నేలకొరిగిన వృక్షం

సహాయక చర్యలు పర్యవేక్షణ



సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు :మిచాంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎస్‌పి కె. తిరుమలేశ్వర రెడ్డి పర్యటించారు. తొలుత మనుబోలు హైవే, టోల్ ప్లాజా వద్ద వాహనాల రాకపోకలు, రద్దీ పరిస్థితులను ఆరా తీశారు. అనంతరం మైపాడు సముద్ర తీర ప్రాంతాన్ని సందర్శించి, మత్స్యకారులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులు, స్థితిగతులను క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపడుతున్న పోలీసులను అభినందించారు. వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నం దున ఎలాంటి ప్రమాదం జరగకుండా, ఎప్పటి కప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ భద్రతను కట్టు దిట్టం చేశారు. ఈదురు గాలులకు రోడ్లపై విరిగిపడే చెట్లను, కరెంట్ స్తంభాలను వెంటనే తొలగించి, ప్రయాణాలకు, ట్రాఫిక్ నకు అంతరాయం కలగ కుండా చూడాలని ఆదేశించారు. ఇబ్బందులు తలెత్తితే 100 లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 9392903413 సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా తుఫాన్ తీరం దాటిన నేపథ్యంలో అధికారులు రిలీఫ్ వర్క్స్ పై ప్రత్యేక దష్టి పెట్టాలనికలెక్టర్ యం. హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. మిచాంగ్ నేపథ్యంలో జిల్లాలో చేపడుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాల ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం కలెక్టర్ హరి నారాయణన్ ఆరా తీశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పునరావాసా కేంద్రాలను కొనసాగిస్తూనే దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్ల పునరుద్ధరణ పనులను శరవేగంగా చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పనిచేస్తున్న ప్రదేశంలోనే ఉండాలని కలెక్టర్, అధికారులకు సూచించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో

సిపిఎం జిల్లా నాయకుల పర్యటన



దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు : రూరల్ నియోజకవర్గం పరిధిలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సందర్శించారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాలనీ, దొంతాలి, మల్లయ్య గుంట తదితర ప్రాంతాలను మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య,రూరల్ కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా 31 డివిజన్ పరిధిలోని శ్రామిక నగర్ బ్రిడ్జి పై ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహ తీరును పరిశీలించారు. అదేవిధంగా చంద్రబాబు నగర్, తల్పగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ ప్రాంతాల్లో ముంపుకు గురైన ఇళ్లను పరిశీలించారు. గడిచిన ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల ఈ ప్రాంతమంతా జలమయం అయిందని, వరద నీటి ప్రవాహం ఎక్కువై ఇల్లు మునిగిపోక ముందే ఈ ప్రాంత వాసులను పునరావాస కేంద్రాలకు తరలించాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్ బి, టీ దయాకర్, రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండా ప్రసాద్ రూరల్ కమిటీ సభ్యులు కండే కోటేశ్వరరావు, తిరుపాలు, శాఖ కార్యదర్శి ఎస్కే ఖయ్యూం బ్యాగ్, పి శ్రీనివాసులు, ఎస్కే కాలేషా ఏ మోహన్, ఎస్ కే షాన్ భాష, ఎం వేణు, సుబ్రహ్మణ్యం, నరికే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

పునరావాస కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు :మిచాంగ్ కారణంగా కందుకూరు పాలిటెక్నిక్ కళాశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ పునరావాస కేంద్రానికి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా చేర్చారు. కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి పునరావాస కేంద్రాన్ని మంగళ వారం పరిశీలించి వారికి కావాల్సిన ఏర్పాట్లు తో పాటు భోజనం తదితర ఏర్పాట్లు చేశారు.




ఉలవపాడు : మండలంలోని కరేడు పంచాయతీ సచివాలయం మూడు పరిధిలోబాల కోటయ్య సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంగళవారం ఎంఎల్ఏ మానుగుంట మహేందర్ రెడ్డి సందర్శించారు. ఆయన గిరిజన కాలనీ వాసులతో పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అధికారులు అన్ని సహాయక చర్యలు కల్పిస్తున్నారా లేదా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ బ్రహ్మయ్య ,విఆర్ఓలు శిల్ప, రామ్మోహన్ రావు, కరేడు ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉన్నారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడులో మిచాంగ్ తుఫాన్ కారణంగాపాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో మంగళవారం కందుకూరు సబ్ కలెక్టర్ శోభిత ఆమె చేతుల మీదుగా స్వయంగా నిరాసితులకు బిర్యాని ప్యాకెట్లను పంపిణీ చేశారు .

దుప్పట్లు పంపిణి

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని విక్కీరాలపేట రోడ్డు సుందరయ్య నగర్ పునరావాస కేంద్రంలో తల దాచుకున్న తుపాన్ బాధితులకు ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణ వైసిపి అధ్యక్షులు ఎస్.కె. రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు గంగవరపు వెంకట్రావు, కొండి కందు కూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, గణేశం గంగిరెడ్డి, రహీం, మహబూబ్ బాషా పాల్గొన్నారు.



సిపిఎం ధర్నా

ప్రజాశక్తి -నెల్లూరు : 17వ డివిజన్ సిపిఎం శాఖ అధ్వర్యంలో తుపాన్ తాకిడికి ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు ఆ ఏరియాలో ఆ పార్టీ నాయకులు పర్యటింఆరు. భవన నిర్మాణ కార్మికులకు రేషన్ బియ్యం ఇవ్వడం లేదని స్థానికులు తెలిపారు. వారిని సమీకరించి సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 17 వ డివిజన్ సిపిఎం శాఖ నాయకులు సతీష్ స్థానిక సమ స్యను సంబంధిత అధికారులతో చర్చించారు. రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంపీ , ఆదాల ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. స్థానిక పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



జనసైనికుల చేయూత

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

మిచాంగ్ తుఫాన్ వల్ల గత రాత్రి నడుములోతు నీటిలో ఇంట్లో ఇరుక్కుపోయిన గిరిజన కుటుంబాలకు జనసేన నాయకులు అండగా నిలిచారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ వెజిటబుల్ బిరియాని, నీరు బాటిల్స్,బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు.



నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాంతాన్ని తుపాన్అతలాకుతలం చేసింది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు ప్రజలను తీవ్ర ఇబ్బం దులకు గురిచేశాయి. తీవ్రమైన గాలితో భారీ వర్షాలు కురవడంతో విద్యుత్ సరఫరాకు అసౌకర్యం కలిగింది. విద్యుత్ స్తంభాలు నేలకొరకడంతోపాటు విద్యుత్ తీగల తెగడరతో విద్యుత్ సరఫరా కి అంతరాయం కలిగింది. విద్యుత్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి విద్యుత్ సరఫరా పునరుధరించడానికి ప్రయత్నాలు చేశారు లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను తరలించి ప్రాణహాని లేకుండా అధికారులు చేశారు. పొగాకు, మిర్చి, సెనగ, మినుము వంటి పంటలు వర్షం నీట మునిగాయి. వర్షం నీరు వాగులు వంకలపై ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అనేకచోట్ల చెట్లు విరిగి రోడ్లపై పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నష్టాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి అధికారులను రంగంలోకి దించి ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సహాయక చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకున్నారు. పునరావాస కేంద్రాలను మహేందర్ రెడ్డి సందర్శించి సౌకర్యాలను కల్పించడానికి ప్రయత్నాలు చేశారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ప్రతిపక్ష పాత్రను తుఫాన్ లో పోషించారు.ప్రజలకి కలుగుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టకి తీసుకెళారు. కొన్ని చోట్ల భాదితులకి నాగేశ్వరరావు తన కార్యకర్తలతో భోజనం ఏర్పాటు చేయించారు. ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి అనుచరులు పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. ఏది ఏమైనా తుఫాను ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది.

చెట్లు తొలగింపు

గుడ్లూరు: తుపాన్ కారణంగా సోమవారం మంగళవారం వీచిన గాలులు దాటికి గుడ్లూరు - తెట్టు రహదారిపై చెట్లు విరిగి పడటంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని జెసిబి ద్వారా చెట్లను తొలగించారు. ఎస్ఐ రాములు పర్యవేక్షణలో పోలీసులు అర్ధరాత్రి సమయంలోపనిచేసి రహదారులని క్లియర్ చేశారు. గుడ్లూరు సమీపంలో ఉప్పుటేరు ఏలికేరు పొంగి ప్రవహిస్తున్నాయి దీంతో రాకపోకలు స్తంభించిపోయాయి గుడ్లూరు నుంచి బసిరెడ్డి పాలెం వెళ్లే రహదారులు ఉప్పుటేరు చప్టాపై నాలుగు అడుగులకు పైగా వర్షపు నీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించిపోయాయి

విద్యుత్ శాఖకు రూ. 10 కోట్ల నష్టం

నెల్లూరు : జిల్లాలో మిచాంగ్ తుఫాన్ వల్ల జిల్లాకు అపార నష్టం జరిగింది అని దాదాపు 10 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిఉంటుందని ప్రాథమిక అంచ నాల ద్వారా తెలుస్తుందని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు తెలిపారు. తుపాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ పోల్స్ పునరుద్ధరణ పనులను ఆయన పర్యవేక్షించారు. నగరంలోని డైకాస్ రోడ్డులోని సబ్ స్టేషన్, పొదలకూరు రోడ్డు వేదయపాలెం, రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్, తెలుగు గంగ సబ్ స్టేషన్, కావలి, ఇందుకూరుపేట, గూడూరు ప్రాంతాలల్లో పర్యటించారు.



కందుకూరులో నేలకొరిగిన చెట్టు

లోతట్టు ప్రాంతాల్లో 'ఇంటూరి' పర్యటన

ప్రజాశక్తి-కందుకూరు : తుపాన్ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి బాధలు తెలుసుకున్నారు. పట్టణంలోని జనార్ధనకాలనీ, ఎస్‌టి కాలనీ, ఏకలవ్యనగర్ ప్రాంతాలలో నీటమునిగిన ఇళ్లను నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పరిశీలించారు. బాధితులతో మాట్లాడి ఇబ్బందులు తెలుసుకోవడంతో పాటు ధైర్యం చెప్పారు. వారందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. ఈరోజు రేపు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నాగేశ్వరరావు సూచించారు. టిఆర్‌ఆర్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరాలకు వెళ్లి అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో నాగేశ్వరరావు మాట్లాడారు. భోజనం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు నాగేశ్వరరావు వెంట ఉన్నారు.



లవపాడు :కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం సముద్ర తీర ప్రాంతాల్లోని గ్రామాల్లో పర్యటించారు. తుఫాన్ నేపథ్యంలో ఉలవపాడు మండలంలోని చాకిచెర్ల, చిన్నపట్టపుపాలెం, చిన్నపల్లెపాలెం గ్రామాల్లో ప్రజలను పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ముందుగా చాకిచెర్ల లోని తుఫాన్ షెల్టర్ లో ఆశ్రయం పొందుతున్న బాధితులతో నాగేశ్వరావు మాట్లాడారు. ప్రభుత్వం తరపున వసతులు సరిగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. వారికి ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనంతరం చిన్నపట్టపుపాలెం గ్రామంలో పర్యటించారు. చాకిచెర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, పార్టీ నాయకులు ఎందేటి శ్రీను ఉన్నారు.

నిమ్మ రైతు కుదేలు

ప్రజాశక్తి -పొదలకూరు :తుపాన్ దెబ్బకు మండంలో విస్తారంగా సాగైన నిమ్మ పంట దెబ్బతింది. తుఫాన్ ప్రభావంతో సోమవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు నిమ్మ చెట్లు నేలకొరిగాయి. పూత,పిందె రాలిపోయింది. ప్రస్తుతం పూత, పిందెతో ఉన్న చెట్లు మార్చి, ఏప్రిల్లో దిగుబడిని ఇస్తాయి. ఈ తుపాన్ ప్రభావంతో నిమ్మ పూత, పిందెలు రాలిపోవడంతో నిమ్మ రైతులు కుదేలయ్యారు. రైతులను ప్రభుత్వం వెంటనే అన్ని విధాల ఆదుకోవాలని కోరుతున్నారు. మండలంలో దాదాపు 30 వేల హెక్టార్లలో నిమ్మ సాగవుతోంది. మండలంలో వివిధ గ్రామాల్లో వరి పంట సాగుకు నారుమడులను ఏర్పాటు చేశారు. ఎక్కువ శాతం అవి దెబ్బతిన్నాయి.



పొదలకూరులో నేలకొరిగిన నిమ్మ చెట్టు

వలేటివారిపాలెం: మండలంలోని కాకర్ల పాలెంలో తుపాన్ ప్రభావంతో వీచిన గాలులకు కరెంటు స్తంభాలు నేల మట్టమయ్యాయి. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. అయ్యవారిపల్లి నుంచి రామలింగాపురం మీదుగా ఇర్లపాడు వెళ్లే రహదారిపై పడి ఉన్న భారీచెటు ను అయ్యవారిపల్లి సర్పంచ్ డేగ వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి తొలగింపజేశారు.

సహాయక చర్యలు ముమ్మరం

నెల్లూరు అర్బన్ : తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజలకు మంగళవారం సహాయక చర్యలను వైసిపి నాయకులు ముమ్మరం చేశారు. ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ ఇన్‌ఛార్జులు, కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలకు సహాయక చర్యలు చేస్తున్నారు. 18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ టి అశోక్ కుమార్ సోమవారం పలువురికి ఆర్థిక సహాయాన్ని అందించారు. డివిజన్లో మూడు వేల మందికి ఆహార పొట్లాలను విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి అందజేశారు. హరినాథపురం లోని సర్వేపల్లి కాలువ సమీపంలో ఉండేవారికి ఆహార పొట్లాలను అందించారు. వైసిపి నాయకులు వేలూరు శివ సునీల్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, కొండేటి శివారెడ్డి, సిహెచ్ సూరిబాబు ఉన్నారు.

48వ డివిజన్‌లో అజీజ్ పర్యటన

నెల్లూరు : నగర నియోజకవర్గ పరిధిలోని 48 వ డివిజన్ లోని పొర్లుకట్ట, జయలలిత నగర్‌లో టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మంగళవారం పర్యటించారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో అక్కడ నివసిస్తున్న ప్రజలకు దాదాపు వంద ఇళ్లకు ఇంటిపై కప్పు నిమిత్తం టార్పాల్ పట్టలను పంపిణీ చేశారు. వెంటనే ఆ ప్రదేశాలను ఖాళీ చేయాలని టీడీపీ హయాంలో మంజూరు చేసిన టిడ్కో ఇళ్లకు వెళ్లిపోవాలని సూచించారు. ప్రభుత్వం సహకరించకపోతే టిడిపి ప్రభుత్వం రాగానే ఇళ్లు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

కిసాన్ క్రెడిట్ కార్డులపై ఎంపి 'వేమిరెడ్డి' ప్రశ్న

ప్రజాశక్తి -నెల్లూరు :పార్లమెంటులోని రాజ్యసభలో కిసాన్ క్రెడిట్ కార్డులపై రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపలు ప్రశ్నలు వేశారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కింద రైతులకు పూచీకత్తు లేని రుణాన్ని రూ.1.6 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పెంచడం, కెసిసి కింద తీసుకున్న రుణానికి 7 శాతం వడ్డీ వసూలు చేయడం కూడా వాస్తవమేనా?, కెసిసి లో రూ. 4 లక్షల వరకు వడ్డీని 7 శాతం నుంచి 5 శాతా నికి తగ్గించే ప్రతిపాదనలు, 3 శాతం తిరిగి చెల్లింపు ప్రోత్సాహకాల వంటి అంశాలపై రాజ్యసభలో వేమిరెడ్డి ప్రశ్నలు వేశారు. ఈ ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కరద్ సమాధాన మిచ్చారు.

జిల్లాలో 'మిచాంగ్' ఉద్ధృతం

- ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు - బాధితుల కోసం సహాయక కేంద్రాలు ఏర్పాటు - మంత్రి కాకాణి, జెసి, ఎంఎల్ఎ పర్యటనలు



ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మిచాంగ్ తుపాన్ ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని ప్రజలను తహశీల్దార్ వి.ఆనందరావు అప్రమత్తం చేశారు. మంగళవారం ఆయన చుంచులూరు, పిఎన్ పల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కేతామన్నేరువాగు, సన్నువారి పల్లి వద్ద బొగ్గేరును పరిశీలించి, ప్రజలు, వాహనాలు తిరగకుండా గ్రామ రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేశారు. గ్రామ రెవెన్యూ అధికారులు సిబ్బందివారి వారి గ్రామాల్లో ఉండి ఎటువంటి సమస్యలు ఎదురైన వెంటనే కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశాలిచ్చి వారు అక్కడే ఉండేలా చర్యలు తీసుకున్నారు. నెర్దనంపాడు వద్ద కల్వర్టుకు రంధ్రం పడడంతో నందవరం క్రాస్ రోడ్డు నుండి ఉదయగిరికి వెళ్లే వాహనాలను ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి దారి మళ్లించారు. అలాగే తిక్కవరం వద్ద ప్రవహిస్తున్న వాగును పరిశీలించి అక్కడి ప్రజలు, వాహనాలు అటూ ఇటూ తిరగకుండా అప్రమత్తం చేశారు. మండలాధికారులు ఈదురు గాలులు భారీవర్షాలను లెక్కచేయకుండా రాత్రింబవళ్లు మండల వ్యాప్తంగా తిరుగుతూ ప్రజల ఇబ్బందులను గూర్చి తెలుసుకున్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, సిబ్బంది ఉన్నారు.

సహాయక చర్యలు పర్యవేక్షణ



ప్రజాశక్తి-అనంతసాగరం : మిచాంగ్ తుపాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న బాధితుల కోసం అధికారులు చేస్తున్న సహాయక చర్యలను మంగళవారం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యవేక్షించారు. మండల కేంద్రమైన అనంతసాగరం ఎస్‌టి కాలనీలో తుపాను వర్షాలతో ఇబ్బందులు పడుతున్న గిరిజనులను ఆయన పరామర్శించారు. వైసిపి నాయకులు గిరిజనుల కోసం అందచేసిన ఆహారాన్ని స్వయంగా వారికి వడ్డించారు. ఈ సందర్భంగా అధికారులు, వైద్య సిబ్బందికి ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి తగిన సహకారం అందించాలని సూచించారు. అనంతరం ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో భారీ వర్షాలపై సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలం పాతదేవరాయపల్లి గ్రామంలోని పునరావాస కేంద్రంలో బాధిత ప్రజలకు అందజేస్తున్న భోజనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పునరావాస కేంద్రంలో బాధితులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించి ఉన్నారని, ఆ దిశగా అందరం పనిచేద్దామని సూచించారు. రేవూరు గ్రామంలో పర్యటించిన ఎంఎల్ఎ స్థానిక బిసి వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డెన్‌తో మాట్లాడి వర్షాలకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

భోజనం అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం : తుపాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పికే పాడు ఎస్‌టిలకు సర్పంచ్ కత్తి లావణ్య, విఆర్ఓ పెంచలయ్య ఆదుకున్నారు. వారికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందజేసి ఆదుకున్నారు. వర్షాలతో పంచాయతీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని ఆదుకొనేందుకి అన్నివేళలా అందుబాటులో ఉంటామన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, ఇళ్లనుండి బయటకు రావద్దని కోరారు.

దగదర్తి మండల వాసులకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి- దగదర్తి : మండల వాసులకు మిచాంగ్ తుపాను తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. మండలంలోని పైడేరు డిఆర్ కాలువ డిఎం కాలువ తదితరులు పొంగి ప్రవహిస్తున్నాడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండలంలో గత రెండు రోజులుగా విద్యుత్ స్తంభాలు కోలడం లైన్లు తిరగడంతో అంధకారం నెలకొంది. మండలంలోని పలు ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరకడంతో రోడ్లపై అడ్డదిడ్డంగా పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దగదర్తి ఎస్ఐ విజయకుమార్ చొరవతో రోడ్లపై పడ్డ భారీ వృక్షాలను ఎంతో పాతిపదిగిన తొలగించి రాకపోకలకు మార్గం సుగమం చేశారు. దగదర్తి, బుచ్చి, కలిగిరి మండలాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మండలంలో పలుచోట్ల వరినాట్లు నారుమళ్లు, కూరగాయల సాగు, ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులకు తీవ్ర మనోవేదనను మిగిల్చాయి. ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరించేలా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గ్రామాల రాకపోకలు అంతరాయం
- నిద్రలేని రాత్రులు గడిపిన ఇందిరమ్మ కాలనీవాసులు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలో గత మూడు రోజుల నుండి మిచాంగ్ తుపాను కారణంగా వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో మంగళవారం పలు గ్రామాలకు రాకపోకలు స్థంభించాయి. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇందిరమ్మ ఇచ్చిన కాలనీలోని కుటుంబీకులు కురుస్తున్న వర్షానికి కాలనీలు ఉరవడంతో నిద్రలేని రాత్రులు గడుపుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అన్నంపల్లి నడుమువాగు పొంగటం ఘాట్ రోడ్‌పై వృక్షాలు నేలకొరకడంతో కొండకింద గ్రామాలు బండగానిపల్లి, బిజ్జంపల్లి, కొత్తపల్లి, లింగంనేనిపల్లి ప్రజల రాకపోకలు ఉధృతంగా వస్తున్న వరద నీరుతో రాకపోకలు స్థంభించాయి. అదేవిధంగా ఘాట్ రోడ్డుపై భారీ వృక్షం నేలకొరకడంతో రాకపోకలు స్థంభించాయి. ఎడతెరిపి లేకుండ వర్షం కురుస్తుండడంతో జనజీవనం స్పందించిపోయింది. రోజు కూలీలు అనేక అవస్థలు ఎదుర్కొన్నారు. నిద్రలేని రాత్రులు గడిపిన ఎస్‌సి కాలనీవాసులు జిల్లా ఉన్నత అధికారులు అధికార పార్టీ నాయకులు ఇప్పటికైనా స్పందించి తమ గృహాలను సందర్శించి మాకు నూతన గృహాలను మంజూరు చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.



తహశీల్దార్ దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని కొత్తపల్లి ఎస్‌టి కాలనీ గిరిజనులకు మంగళవారం దుప్పట్లు, నిత్యావసర వస్తువులను తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిచాంగ్ తుపాన్ కారణంగా మండలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలను గుర్తించి అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా ఈ కాలనీవాసులు మూడు రోజుల నుంచి ఎడతెరపలేని వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకు 25 కుటుంబాలకు దుప్పట్లు నిత్యావసర వస్తువులు అందజేశామన్నారు. అనంతరం బోడబండ అన్నంపల్లి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రవహిస్తున్న నడుమ వాగును పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేసి విఆర్ఎలు, వలంటీర్ల సహాయం తీసుకుని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో విఆర్ఓ అంజాద్, అనూష, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

గిరిజన కాలనీలో అన్నం ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెం గిరిజన కాలనీలో వాసులకు మంగళవారం విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో అన్నం ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గండూరి మంజుల మాట్లాడుతూ తుపాన్ కారణంగా కట్టెల పొయ్యిల మీద ఆహారం వండుకునే గిరిజనులకు వర్షాలకు వాళ్ల ఇబ్బందులు పడకుండా ఆహార ప్యాకెట్లను అందజేశామని, విశ్వనాథరావుపేట పంచాయితీలో ఎక్కడైనా తుపాను కారణంగా ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి సీనియర్ నాయకులు గండూరి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, అఖిల్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, విఆర్ఓ, స్థానికులు, గిరిజన వాసులు, తదితరులు పాల్గొన్నారు.

కూలిన పొగాకు బ్యారెన్

ప్రజాశక్తి-మర్రిపాడు : తుపాన్ ప్రభావంతో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలధాటికి మర్రిపాడుకు చెందిన గంగినేని వెంకటలక్ష్మమ్మ పొగాకు బ్యారన్ కుప్ప కూలింది. డిసిపల్లి పొగాకు బోర్డు అధికారులకు తెలియజేయగా వచ్చి పరిశీలించారు. తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బోగోలు మండలంలో తాగునీరు కటకట

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో తుపాను కారణంగా సోమవారం ఉదయం నుంచి విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో తాగడానికి మంచినీరు లేక విశ్వనాథరావుపేట, బోగోలు, కోవూరు పల్లి, కడనూతల, చెంచు లక్ష్మీపురం గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు మంచినీరు దొరక్క మంగళవారం తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. తుపాన్ కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలపై చెట్లు పడడంతో సోమవారం విద్యుత్ సరఫరా లేకపోవడంతో తాగడానికి అవసరాలకు నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అధికారులు మాత్రం నీటిపై దృష్టి సారించకపోవడంతో విశ్వనాథరావుపేట పంచాయతీలోని ఒక వాటర్ ప్లాంట్ జనరేటర్ సహాయంతో పనిచేయడంతో వాటర్ బబుల్ అధిక రేట్లకు అమ్ముతున్నారని ప్రజలు వాపోతున్నారు. అధికారులు యుద్ధ ప్రాతిపదిక మీద విద్యుత్ సరఫరాను అందిస్తే నీటి కష్టాలు తీరుతాయని ప్రజల కోరుతున్నారు.



బాధితులను ఆదుకున్న మున్సిపల్ చైర్మన్
డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ : 1000 మందికి భోజన వసతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మిచాంగ్ తుపాను కారణంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో వర్ష బాధితులను మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ ఆదుకున్నారు. సోమ, మంగళవారాల్లో ముమ్మరంగా వార్డుల్లో పర్యటించిన వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు కాలనీల్లో తాము వండుకునేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి వారందరికి భోజన వసతి కల్పించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో మోడల్ ఎస్‌టి కాలనీ, సెయింట్ మేరిస్ వద్దనున్న ఎస్‌టి కాలనీ, వెంకట్రావుపల్లి వద్దనున్న ఎస్‌టి కాలనీలలో సుమారు 1000 మందికి భోజన వసతి కల్పించారు. ప్రజలు కష్టాల్లో ఉన్నారని తెలుసుకుని ప్రజాప్రతినిధిగా తనవంతు బాధ్యతను నిర్వర్తించానని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ వైస్ చైర్మన్,అభిరామ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ శ్రావణ్ పేర్కొన్నారు.

ఆర్‌డిఒ ఆధ్వర్యంలో సహాయక చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ పరిధిలో తుపాను సహాయక చర్యలను ఆర్‌డిఒ మధులత స్వయంగా పర్యవేక్షించారు. ఆత్మకూరు సెయింట్ మేరీస్ స్కూల్ ఎదురుగా ఉన్న గిరిజన కాలని జలదిగ్బంధంలో చిక్కింది. దాంతో ఆర్‌డిఒ స్వయంగా రంగంలో దిగి మంగళవారం ఉదయం జెసిబితో అడ్డంకులను తొలగించి నీరు వెళ్లేలా చేసింది. వెంకట్రావుపల్లి, శాంతినగర్, జాలా యనగరం ప్రాంతాలలో పూరి గుడిసెలు దెబ్బతినగా మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైస్‌చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. వారి ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు.

గిరిజన కాలనీలో ఎంపిటిసి సందర్శన

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎడతెరపలేని మిచాంగ్ తుపాన్‌తో అల్లాడుతున్న గిరిజన కాలనీని సిపిఎం నాయకులు, ఎంపిటిసి కాకు విజయ, రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య సందర్శించారు. మంగళవారం బండగానిపల్లి పంచాయతీ కొత్తపల్లి గిరిజన కాలనీ వారు సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా అధికారులు మారిన ఈ గిరిజనుల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకు బండి గడవడమే కష్టంగా ఉన్న వారికి ప్రభుత్వం నాటికి సొంత ఇల్లు ఇవ్వలేదని వాపోయారు. ఇలాంటి పరిస్థితులలో వారు చిన్నారులతో నిద్రలేని రాత్రులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నా దుస్థితి ఇంకా ఎదురవుతుందన్నారు. గిరిజన కాలనీలపై జిల్లా కలెక్టర్ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా నేటికీ ఫలితం లేదని దానితో ఈ గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జగనన్న సొంతింటి కలను వారికి కల్పించి వారికి శాశ్వత గృహాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం గిరిజనులకు అన్నం ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం ఆవాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీలో మంత్రి, ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి-బిట్రగుంట : మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిం చారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెంలో నీట మునిగిన ఎస్‌టి కాలనీ బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆహారం అందించాలని, పునరావాస కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నామని, ప్రజానీకం సాధారణంగా జీవించే పరిస్థితులు ఏర్పడే వరకు అన్ని సహాయక చర్యలు కొనసాగించేలా జిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చామని తెలిపారు. చెరువులకు పడిన గండ్లను, కోతకు గురైన రహదారులను గుర్తించి ఎఫ్‌డిఆర్ మరమ్మతులు చేపడతామన్నారు. తుపాన్ హెచ్చరిక నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన అప్రమత్తత చర్యల వల్ల జిల్లాలో ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదన్నారు. కొంతమేర వరినార్లు నీటమునిగాయని, ఉద్యానవన పంటలు స్వల్పంగా దెబ్బతిన్నాయని తెలిపారు. వరి నార్లు దెబ్బతిన్న రైతులకు వెంటనే విత్తనాలను సబ్సిడీపై అందజేస్తామని, నష్టపరిహారాన్ని పూర్తిగా అంచనా వేసి అన్నదాతను ఉదారంగా ఆదుకుంటామన్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామని, కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు తాగునీరు, ఆహారం అందజేస్తున్నా రని తెలిపారు. పునరావాస కేంద్రాల్లోని ఒక్క కుటుంబానికి రూ.2500, ఒంటరిగా వారికి రూ.1000 ఆర్థిక సాయం అందజేయాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. ఇళ్లు నీట



మునిగిన ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా 25 కేజీల బియ్యం, పామాయిల్ ప్యాకెట్, కందిపప్పు ఒక కేజీ, ఎర్రగడ్డలు కేజీ, ఉర్లగడ్డలు ఒక కేజీ చొప్పున ప్రతి కుటుంబానికి అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అధైర్యపడవద్దని, ప్రతి ఒక్కరికీ అండగా నిలిచేలా చర్యలు చేపట్టినటు తెలిపారు. అనంతరం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ, ప్రజలకు అవసరమైన అన్ని చర్యలను యుద్ధ ప్రాతిపదిక చేపడుతున్నట్లు తెలిపారు. గడిచిన 24 గంటలుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, అధికారులు వీలైనంత త్వరగా విద్యుత్‌ను అందించేందుకు శ్రమిస్తున్నారన్నారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, ఆ మేరకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో జెసి కూర్మనాథ్, కావలి ఆర్‌డిఒ శీనా నాయక్, సర్పంచ్ గండూరి మంజుల, గండూరి శ్రీనివాసులు కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పెండ్లి వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు ఉన్నారు.

బాధితులకు ప్రభుత్వ సహాయం అందించాలి : సిపిఎం



మాట్లాడుతున్న సిపిఎం నేత పసుపులేటి

ప్రజాశక్తి-కావలి రూరల్ : మిచాంగ్ తుపాను వల్ల భారీ వర్షాలు కురుస్తున్నందున పేదలు జనజీవనం స్తంభించిపోయిందని, వెంటనే ప్రభుత్వ అధికారులు సహాయాన్ని అందించి పేదలను ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని 17వ వార్డు బుడమ గుంట గిరిజన కాలనీలో మంగళావారం సిపిఎం నాయకులు సందర్శించారు. అక్కడ నిరుపేదలైన గిరిజనుల పూరిల్లు కొన్ని కూలిపోవడం, నడిచేందుకు రోడ్లు లేక, సక్రమంగా తిండి లేకుండా అవస్థలు పడుతున్న వారి పరిస్థితిని సిపిఎం నాయకులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మిచాంగ్ తుపాను భారీ వర్షాల వలన నష్టపోయిన పేదలను వెంటనే ప్రభుత్వ సహాయం అందించి పేదలను ఆదుకోవాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతుంటే ఇక్కడ అధికారులు పేదలను ఆదుకుంటున్న పరిస్థితిని చూస్తుంటే ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. సుమారు వారం రోజులుగా వర్షాల వలన పనులు లేక తిండికి కూడా ఇబ్బందులు పడుతున్నామని భారీ వర్షాలు కురుస్తున్నందున కొన్ని ఇళ్లు కూలిపోయి ఇళ్లలోకి నీళ్లు వచ్చి నడిచేందుకు కూడా సక్రమంగా దారులు లేవని తమ గోడు ఎవరూ పట్టించుకోవడంలేదని గిరిజనులు సిపిఎం నాయకులకు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కూలిపోయిన ఇళ్లకు రూ.25వేల రొక్కము, 50 కేజీలు బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు గిరిజనులకు దుస్తులను తక్షణ సహాయంగా అందించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు పూర్తిగా సహాయం అందకపోతే సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులను ఐక్యం చేసి ఆందోళన కొనసాగిస్తామని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, నాయకులు బి.కృష్ణయ్య, కె. చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు జనసేన నాయకుల అండ

ప్రజాశక్తి-కావలి : మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన ప్రాంతాలను జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం అంతటా జనసేన నాయకులు పర్యటించి బాధితులను పరామర్శించారు. అందులో భాగంగా కావలి రూరల్ అధ్యక్షుడు వెంకయ్య నాయకులతో కలిసి మత్స్యకారులు నష్టపోయిన బోట్లను పరీక్షించి వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. అదే విధంగా కావలి బాలకృష్ణ నగర్‌లో వృద్ధ దంపతుల ఇల్లు పైకప్పు పూర్తిగా పోయి ఇల్లు మొత్తం నీళ్లలో ఉంటే వారి ఇంటిపై కప్పు వేయించి, వారికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కావలిలో చెరువును తలపించేలా ఉన్న ఎంఎల్ఎ ఇంటి ముందురోడ్డు దారుణమన్నారు. నియోజకవర్గం తీరప్రాంతం లోతట్టు ప్రాంత ప్రజలు రైతులు, మత్స్యకారులు, మధ్యతరగతి, చిరువ్యాపారులు, రోజు కూలీ చేసుకొనే బడుగు బలహీనవర్గాల వారు ఎన్నో ఇబ్బందులు పడి చాలా నష్టపోయారు. జనసేన పార్టీ తరుపున భోజన సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని, వాటర్ ట్యాంకుల ద్వారా నీరు కూడా అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గుడిపల్లి వెంకయ్య, వెంకయ్య బాబు, సుధీర్, శ్రీనాథ, బాలు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలో తుపాన్ ప్రభావంతో పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, భారీ వక్షాలు నేలకొరిగాయి. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మరమ్మతులు చేపట్టారు. రహదారిపై చెట్లు పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడిన గ్రామాల వద్ద చెట్లను జెసిబి సహాయంతో తొలగించి రాకపోకలు పునరుద్ధరించారు. తహశీల్దార్ నాగరాజు గ్రామాలలో పర్యటించి తుపాన్‌తో ఇబ్బందులు పడ్డ ఇళ్లను పరిశీలించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పలు గ్రామాలలో చిన్నచిన్న వాగులు పొంగడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. తరుణవాయి గ్రామంలో 16 ఎస్‌టి కుటుంబాలకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వసతులు కల్పించారు.



తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో మేకపాటి పరిశీలన

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని తుపాన్ ప్రభావిత ప్రాంతాలను ఉదయగిరి నియోజక వర్గం వైసిపి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల రెడ్డి పరిశీలించారు. జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తుపాన్ బాధితుల పునరావస కేంద్రాన్ని పరిశీలించారు. జలదంకి మండలంలో ఉన్న గిరిజన కుటుంబాలను పరామర్శించి వారికి అన్ని విధాల భోజనం వసతి ఏర్పాట్లను గురించి తహశీల్దార్ రమణారావుని అడిగి తెలుసుకున్నారు. తుపాన్ ప్రభావంతో జలదంకి మండలాలలో ప్రజాజీవనం అస్తవ్యస్తం అయింది. దాంతో వాగులు వంకలు పొంగి రాకపోకలకు అంతరాయం కలిగింది. మేకపాటి రాజగోపాల్ రెడ్డి జలదంకి పెద్ద చెరువును సందర్శించారు. చిన్న క్రాక బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ను సందర్శించి అక్కడ ఉన్న రైతులు తీసుకొచ్చిన సమస్యను సావధానంగా విని చినక్రాక రిజర్వాయర్ నిండి అలుగు ద్వారా వేస్ట్‌గా పోతున్న నీటిని రిజర్వాయర్ నుంచి మండలంలోని ఖాళీగా ఉన్న పలు చెరువులకు నీరు నింపి రైతులను ఆదుకోవాలని సోమశిల అధికారులను ఫోన్లో మాట్లాడారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ అలాగే చేస్తామన్నారు. అప్పుడే వారి సమస్యను పరిష్కరించగా రైతులందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఆయనవెంట వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్క మదన్మోహన్ రెడ్డి, ఎంపిడిఒ బి సింగయ్య, తహశీల్దార్ బివి రమణారావు, కలిగిరి సిఐ ఫిరోజ్, ఎస్ఐ పి ఆదిలక్ష్మి, సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు, నాయకులు కోర్స్‌పాటి రామిరెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, సురే శేషారెడ్డి, కమతం సుబ్బారావు, ఏగూరి పేతురు పాల్గొన్నారు.

పలుచోట్ల కూలిన చెట్లు విద్యుత్ స్తంభాలు



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో మిచాంగు తుపాన్ అధికంగా కనిపిస్తుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని కనీయంపాడు నుండి రామదేవులపాడు వెళ్లే పిల్ల పేరు వంతెన వద్ద నీటి ప్రవాహంతో పరవళ్లు తొక్కుతుంది. వంతెన ఎత్తు తక్కువ ఉన్నందున నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించడంతో ఆ గ్రామాల వైపు రాకపోకలు ఆగిపోయాయి. అలాగే మండల పరిధిలోని జి.కొండారెడ్డిపల్లి, పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు పడిపోవడం, చెట్లు కూలి తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయాయి. తహసిల్దార్ ఎన్. మల్లికార్జునరావు, ఎస్సై విజయ్ శ్రీనివాసు, ఎంపిడిఒ చేవూరు శ్రీదేవి, తుపాను ప్రభావిత ప్రాంతాలను, ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ ప్రాణ నష్టం జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వరికుంటపాడు సర్పంచ్ కొండేపు దిలీప్ కుమార్ పిల్లాపేరువాగు వద్ద ఉండి ఎవరిని అటుగా వెళ్లవద్దని సూచిస్తూ రోడ్డుకు అడ్డుగా కంపను కూడా వేయించారు. అలాగే పంచాయతీలోని వివిధ రోడ్లపై అడ్డంగా పడిన చెట్లను తొలగింపజేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చేస్తున్నారు.

తుపాను ప్రభావానికి దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జి.కొండారెడ్డిపల్లి తోటలచెరువుపల్లి, కనీయంపాడు గ్రామాలలో తుపాను ప్రభావానికి సోమవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలు గాలులకు దెబ్బతిన్న పలు పంటలను మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోత దశలో ఉన్న 90ఎకరాల వరి నేలకొరిగినట్లు గమనించామన్నారు. పంట పొలంలో నీటిని తొలగించి వరికంకులపై ఐదు శాతం ఉప్పు ద్రావణం (50 గ్రాములు ఉప్పు ఒక లీటర్ నీటికి) కలిపి కంకులపై పిచికారి చేస్తే ఒరిగింజలు మొలకెత్తకుండా కాపాడుకోవచ్చున్నారు.

ఎంఎల్ఎ మేకపాటి ముమ్మర పర్యటన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మిచాంగ్ తుపాను కారణంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో, మండలంలోని కరటంపాడులో మంగళవారం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ముమ్మరంగా పర్యటించారు. మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు చింతచెట్ల కాలనీలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి పర్యటించిన ఎంఎల్ఎ, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల ప్రజల ఇబ్బందులపై అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో పర్యటించిన ఎంఎల్ఎ కాలనీవాసులను పరామర్శించి అధికారులు, ప్రజాప్రతినిధులను ద్వారా అందుతున్న సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియచేయాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వర్షాలతో అందరిని అప్రమత్తం చేశారని వివరించారు. అనంతరం మండలంలోని కరటంపాడు ఎస్‌టి కాలనీలో పర్యటించిన ఎంఎల్ఎ మేకపాటి అక్కడ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. వారితో మాట్లాడి వర్షాలకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారులకు బిస్కెట్లు అందచేశారు.

ఆర్‌డిఒకు అభినందనలు : మిచాంగ్ తుపాను కారణంగా ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సహాయకచర్యల్లో ముమ్మరంగా పాల్గొన్న ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులతను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆత్మకూరు పట్టణ పర్యటనలో భాగంగా ఆర్‌డిఒతో మాట్లాడిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి తుపాను సహాయక చర్యలపై అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అందచేస్తున్న సహాయక చర్యలపై, ఇతర నష్ట నివారణ చర్యలపై అడిగి తెలుసుకున్నారు. తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

వీటితోపాటు కనీయంపాడులోని మొక్కజొన్న మిరప మినుము పంటలు వరుస ప్రభావానికి లోనైనట్లు గమనించడమైనదని పంట నష్టం వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు తెలియజేస్తున్నామని తెలిపారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడుకు చెందిన శామ్యూల్ మెమోరియల్ ట్రస్ట్ ఫౌండర్ తాతపూడి రాజశేఖర్ - కళావతి దంపతులు దాతృత్వం చాటుకున్నారు. తుపాన్ ప్రభావంతో గత నాలుగు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు మండల కేంద్రంలోని ఎస్‌టి కాలనీ వాసుల నివాసాలు పూరిగుడిసెలు కావడంతో వంట చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన ఈ దంపతులు ముందుకు వచ్చి ట్రస్ట్ ఆధ్వర్యంలో కాలనీలోని 30 కుటుంబాల పేదలకు అన్నదానం చేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా విపత్తు పరిస్థితులలో నిస్సహాయస్థితిలో ఉన్న పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమని మండల వైసిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు తేజ నిహంత్ అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సేవలను అందించాలని ఆయన ఆకాంక్షించారు.

తుపాను బాధితుల పునరావాస కేంద్రం పరిశీలన...

ప్రజాశక్తి-విడవలూరు : తుపాను ప్రభావిత ప్రాంతాల గిరిజనులు ఉన్న పార్లపల్లి పునరావాస కేంద్రన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ మంగళవారం ఆస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా వర్షం తగ్గినా తర్వాతనే బాధితులను ఇళ్లకు పంపాలని తహశీల్దార్ రమాదేవికి సూచించారు. అనంతరం వసతులను భోజనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కేంద్రంలో 40మందికి పైగా గిరిజన కుటుంబాలున్నాయి. వీరికి అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. జెసివెంట సచివాలయం కార్యదర్శి తిరుపతయ్య, రెవెన్యూ సిబ్బంది, వలంటీర్స్ తదితరులున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-కొడవలూరు : మిచాంగ్ తుపాను ప్రభావం కారణంగా నీటి వసతి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన సెంటినరీ బాప్టిస్ట్ సంఘం నార్తు రాజుపాలెం గ్రామ ప్రజలందరికీ సంఘం సొంత నిధులు వెచ్చించి జనరేటర్ ఆయిల్ పోసి వాటర్ సప్లయి చేశారు. సుమారు నార్తురాజుపాలెం గ్రామంలోని ప్రజలందరికీ హరిజనవాడ, సెంటర్, సర్కార్ తోపు, రైటర్‌తోపు గ్రామస్తులు కొంత మీరు వస్తతి తీర్చగలిగామన్నారు.

విరిగిన చెట్లు తొలగింపు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని మిచాంగ్ తుపానుకు రోడ్డుపై విరిగిపడ్డ చెట్లను ప్రజలకు రహదారి సమస్యలు లేకుండా రోడ్డుపై విరిగిపడ్డ చెట్లను వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వాటిని తొలగిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారు. తుపాన్‌లో అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు అహర్నిశలు పని చేశారు.

పజాశక్తి-కోవూరు : మండలంలో పలు గ్రామాల్లో వరద బాధితుల కేంద్రాలను మంగళవారం ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ బాధితులకు అందుతున్న సహాయ సహకారాలను అడిగి తెసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయసలహా మండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపిపి పార్వతి, మండలం సచివాలయం కన్వీనర్ ప్రసాద్, వైసిపి మండలం కన్వినర్ నలుబోలు సుబ్బారెడ్డి, ఎంపిడిఒ శ్రీహరి, వైస్ ఎంపిపి శివుని నరసింహరెడ్డి, సొసైటీ చైర్మెన్ రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, డి తహశీల్దార్ పద్మజ, సిఐ వెంకటేశ్వరావు, ఎస్ఐ రంగనాథ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

- ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డిని కోరిన ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మిచాంగ్ తుపాను కారణంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మంగళవారం ముమ్మరంగా పర్యటించారు. మున్సిపల్ పరిధిలో చెరువును ఆయన స్థానిక ప్రజా ప్రతినిధులతో పరిశీలించారు. చెరువులో జలకల సంతరించి కోవడంతో రైతులతో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడారు. అక్కడే ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు లక్కు కృష్ణ ప్రసాద్, రైతులతో కలిసి ఎంఎల్ఎకు విన్నవించుకునే క్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం ఎఎస్‌పేట మండలం, గుడిపాడు పంచాయతీలో కొత్తపల్లి గ్రామంలో తుపాన్ తాకిడికి సుమారు 350 ఎకరాలు మొక్కజొన్న పంట రైతులను నష్టపోయారని వివరించారు. 80 మంది రైతులకు రెండున్నర కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని 80శాతం నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని ఎంఎల్ఎను కోరారు. అలాగే కనుకూరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ.5లక్షలు గతంలో ఇస్తానని మాట ఇచ్చారని ఆ విషయం మాట్లాడడంతో ఇచ్చిన మాట నెరవేర్చేందుకు రైతుల సమావేశం కావాలని, ఎంఎల్ఎ వారికి సూచించారు. ఆత్మకూరు చెరువుకు రెండు అలుగులు ఉన్నాయని, వాసిలి చెరువుకి వెళ్లాలని, పంట కాలువలను ఆక్రమణలకు గురి కావడంతో మిగులు జలాలు వృథా కావడం జరుగుతుందని, అక్రమణలను తొలగించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతులు అల్లంపాటి వెంకటరెడ్డి, అల్లారెడ్డి రమేష్ రెడ్డి, జెట్టి కృష్ణారెడ్డి, పందిపాటి సుధాకర్ రెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

వెంకన్నపాలెం ఎస్‌టి కాలనీలో నిత్యావసరాలు పంపిణీ



ప్రజాశక్తి-కలిగిరి : ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాలతో, కలిగిరి మండల కన్వీనర్ బీజం.వెంకట కృష్ణారెడ్డి అధ్వర్యంలో కలిగిరి గ్రామ పంచాయతీ వెంకన్నపాలెం ఎస్‌టి కాలనీలో మంగళవారం 25 కుటుంబాలకి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాకు.మహేష్, యూనిట్ ఇన్‌ఛార్జి ఉషా మాల్యాద్రి, ఎస్‌సిసెల్ నాయకుడు స్వర్ణ.కొండయ్య, మండల యూత్ అధ్యక్షులు నిసంకర.సురేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు దుప్పట్లు పంపిణీ



ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని రావులకొల్లు గ్రామంలో సర్పంచ్ పూసాల వెంగప నాయుడు, మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు ఎస్.టి. గిరిజన కుటుంబాలకు తుపాను కారణంగా నివాస ప్రాంతాల్లో ఈదురు గాలులకు స్వల్పంగా దెబ్బతినడంతో 30 కుటుంబాలకు భోజనం వసతి కల్పించి బాధితులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. గ్రామస్తులు పాల్గొని సహాయం చేసిన వారికి అభినందనలు తెలిపారు.



తుపాన్‌తో శనగ రైతులు ఆందోళన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విరువూరు తూర్పుపాలెం గ్రామాలలో శనగ పంట సుమారు 500 ఎకరాలు వేశారు. మిచాంగ్ తుపానుతో శెనగ రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ గతేడాది ఎక్కువ దిగుబడి రావడంతో ఈ ఏడాది ఎక్కువమంది రైతులు శనగ పంట వైపు దృష్టి సారించారు. గతంలో రెండు ఎకరాలు సాగు చేసిన వారు ఐదు ఎకరాలకు పైగానే సాగు చేశారు. వీరితోపాటు అదనంగా మరి కొంతమంది రైతులు కూడా శెనగ సాగు చేశారు. ఆదివారం సాయంత్రం నుండి వీస్తున్న మిచాంగ్ తుపాన్ ఈదురు గాలులతో పాటు భారీగా జల్లులు పడుతూనే ఉన్నాయి. దాంతో నెల క్రితం ఎకరాకి రూ.15వేలు ఖర్చు చేసి వేసిన శెనగ పంట నీటిమయమైంది. బుధవారం కూడా వర్షాలు పడితే తడిచి మొక్క కుళ్లిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

గుబిలి ఇజ్రాయేలు, విరువూరు రైతు



గతేడాది నాకు ఉన్న ఒకటిన్నర ఎకరా శనగ వేశాను బాగానే దిగుబడి వచ్చింది. ఈ ఏడాది నాకు ఉన్న పొలంతో పాటు కౌలుకు తీసుకొని మొత్తం పది ఎకరాలు శెనగ వేశాను. ఆదివారం సాయంత్రం నుండి వీచిన గాలులతోపాటు సోమవారం, మంగళవారం కురిసిన వర్షానికి పైరునిండా నీరు నిలిచింది. ఇదే వర్షం మరో రెండు రోజులు కురిస్తే శనగ పంట గురించి మర్చిపోవాల్సిందే ఇప్పటికే దాదాపు రూ 1.50 లక్షలు ఖర్చు చేశాను.

నేడు అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి-ఉదయగిరి

వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగే అంబేద్కర్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎంపిటిసి తిరుపతయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు స్థానిక గండిపాలెం రోడ్డు సమీపంలోని అంబేద్కర్ భవనం ఆవరణంలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయని కావున మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.